మాజీ ఎమ్మెల్యేను కలిసిన ఎమ్మార్పీ ఎస్ నేతలు

మాజీ ఎమ్మెల్యే గువ్వలను కలిసిన ఎమ్మార్పీస్‌నే తలు

చారకొండ, జనవరి 13 : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మార్పీ ఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లేశ్ మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నేతలు గువ్వలను శాలువతో సన్మానించారు. ఆయన వెంట రమేశ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌స్తంభం కూలిపడి మూడురోజులైనా..?

కూలిపడి ఉన్న విద్యుత్ స్తంభం

వెల్దండ, జనవరి 13 : మండలంలోని కుందారంతాండ సమీపంలో 11 కేవీ విద్యుత్ స్తంభం కూలిపడి 3 రోజులవుతున్నా విద్యుత్ అధికారులు ఎవ్వరు పట్టించుకోవడం లేదని సర్పంచ్ కవిత శనివారం ఆరోపించారు. విద్యుత్ సరఫరా లేక రైతులకు ఇబ్బందులు ఎదురురవుతున్నాయన్నారు. అధికారులు స్పందించి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

తెలకపల్లి, జనవరి 13 : మండలంలోని నడిగడ్డ గ్రామంలో శనివారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సంచార వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరి రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సహకారంతో వృద్ధులకు ఇంటి వద్దే వైద్య సేవలందించేందుకు సంచార వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ట్రెజరర్ రాధాకృష్ణ, బ్లడ్ డొనేషన్ కన్వీనర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సార్వత్రిక డిగ్రీలో స్పాట్ అడ్మిషన్లు

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 13 : అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ నాగర్‌కర్నూల్ స్టడీ సెంటర్‌లో 2023-24 విద్యా సంవత్సరంలో డిగ్రీ అడ్మిషన్ పొందేందుకు యూనివర్సిటీ ప్రత్యేక అవకాశం కల్పించిందని సమన్వయకర్త శ్రీనివాస్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఇంటర్ లేదా ఓపెన్ ఇంటర్ ,ఏదైనా రెండు సంవత్సరాల డిప్లొమా కోర్సు పూర్తి చేసిన వారు లేదా ఐటిఐ, పాలిటెక్నిక్ కోర్సు పూర్తి చేసిన వారు ఈ నెల 31వ తేదీ వరకు అడ్మిషన్ పొందాలని పేర్కొన్నారు. వివరాలకు 7382929779 నెంబర్ ను సంప్రదించాలని పేర్కొన్నారు.

శివాలయంలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు

కొల్లాపూర్,జనవరి 13:పట్టణంలోని శివాలయంలో శనివారం హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు. లైట్ల ఏర్పాటు పనులను మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మహెమూదాబేగం పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి

విజేత జట్టుకుబ హుమతిఅం దజేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 13 : క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల గ్రౌండ్‌లో జేఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక ధృడత్వం పెంపొందించుకోవచ్చన్నారు. పోటీల్లో విజేతగా నిలిచిన జీవన్ 11 కార్వంగ జట్టుకు రూ.లక్ష, రన్నరప్‌గా నిలిచిన ఉమామహేశ్వర కన్‌స్ట్రక్షన్స్ వనపట్ల జట్టుకు రూ. 50 వేల బహుమతి అందజేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 13 : జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో మున్నూరు కాపు సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షులు సుభాష్‌పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం

తాడూరు, జనవరి 13: మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలను శనివారం ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి ప్రారంభించారు. పోటీల్లో 12 జతల వృషభ రాజులు పాల్గొన్నాయి. పోటీల్లో మొదటి బహుమతి రూ. 80 వేలను యాదిరెడ్డిపల్లికి చెందిన చిన్నపురెడ్డి ఎద్దులు, రెండవ బహుమతి రూ.70వేలను వైఎస్ఆర్ జిల్లా గుర్విరెడ్డి, మూడవ బహుతి రూ.60 వేలను కర్నూలు జిల్లాకు చెందిన దొడ్డికాటి తిరుమలేశ్, నాలుగవ బహుమతిని రూ.50 వేలను నంద్యాల జిల్లా మూడురాళ్లపల్లికి చెందిన ఓబుల్‌రెడ్డి, ఐదవ బహుమతి రూ. 40 వేలను గద్వాల జిల్లాకు చెందిన లక్ష్మీనారాయణ, ఆరవ బహుమతి రూ. 30 వేలను నంద్యాల జిల్లాకు చెందిన గుండం చెన్నారెడ్డి, ఏడో బహుతిని రూ.20 వేలను గద్వాల జిల్లాకు చెందిన గోసాయి విఠల్‌రాయుడు, ఎనిమిదవ బహుమతి రూ. 10 వేలను నంద్యాల జిల్లాకు చెందిన గురుమోక్షితరెడ్డి ఎద్దులు సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. మరో నాలుగు జతల ఎద్దులకు రూ.5 వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రోహిణి, ఎంపీటీసీ రేణుక, నాయకులు గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సర్పంచ్‌లపై కక్షసాధింపు మానుకోవాలి

- కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, జనవరి 13 : అవినీతి ఆరోపణల పేరుతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. శనివారం సాయంత్రం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జంగయ్య మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు, బలహీన వర్గాల సర్పంచ్‌లను టార్గెట్ చేస్తూ అవినీతి ఆరోపణలు మోపుతూ సస్పెండ్ చేస్తున్నారని ఎడ్మసత్యం మండిపడ్డారు. ప్రభుత్వం సర్పంచ్‌ల సమస్యలను మానవతా దృక్పతంతో అర్థం చేసుకుని పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన బీసీ సర్పంచ్ పండుగ పద్మ అంజియాదవ్‌ను గత నెల 20న అవినీతి ఆరోపణలు మోపుతూ అక్రమంగా సస్పెండ్ చేశారని దుయ్యబట్టారు. పద్మసస్పెండ్ అంశంపై తాము హైకోర్టులో పిటిషన్ వేసిన సంగతిని గుర్తు చేశారు. హైకోర్టు పద్మ సస్పెండ్‌ను కొట్టి వేస్తూ.. సర్పంచ్ పదవిని వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించిందని చెప్పారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకుండా అధికారులు కాలయాపన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు కరోనా కాలంలో రెండేండ్ల పాటు సొంత డబ్బులు వెచ్చింది గ్రామాభివృద్ధికి పాటు పడ్డారని చెప్పారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెన్షన్, విచారణ పేరుతో బడుగు, బలహీన వర్గాల సర్పంచ్‌లను వేధించడం చాలా దుర్మార్గమని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోవర్ధన్, సర్పంచ్ పద్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, చెన్నకేశవులు, ఎలీషా, ఖాజా, గణేశ్, సోమ్లా, భీమ్లా వెంకటయ్య, రాములు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి

నాగర్‌కర్నూల్, జనవరి 13: జిల్లాలో మీసేవ కేంద్రాల ఏర్పాటుకు ఈనెల 23వ తేదీలోగా తాసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ సీతా రామారావు శనివారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అనర్హులన్నారు. దరఖాస్తు దారుడు స్థానికుడై 18 నుంచి 35 ఏండ్ల లోపు ఉండాలని, కనీస విద్యార్హత డిగ్రీ లేదా దాని సమానమైన విద్యార్హత కలిగి ఉండాలని, కంప్యూటర్‌పై అవగాహన ఉండాలన్నారు. మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారని తెలిపారు. కలెక్టర్ అండ్ చైర్మన్ డిస్ట్రిక్ట్ ఈ గవర్నెన్స్ సొసైటీ పేరు మీద రూ.500 డీడీ తీసి దరఖాస్తు ఫారంకు జత చేసి తాసీల్దార్ కార్యాలయాల్లో అందజేయాలన్నారు. కోడేరు మండలం తీగలపల్లి, మైలారం, వంగూరు మండలం కొండారెడ్డిపల్లి, తాడూరు గ్రామాల్లో మీసేవా కేంద్రాలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుందని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కల్వకుర్తి, జనవరి 13 : పంజుగుల గ్రామానికి చెందిన జంగయ్య కుటుంబానికి శనివారం ఉప్పల ట్రస్ట్ నుంచి రూ.3వేల ఆర్థికసాయాన్ని బీఆర్ఎస్‌వీ నాయకుడు గణేశ్ అందజేశారు. జంగయ్య అనారోగ్యంతో బాధపడు తూ శనివారం తెల్లవారు జామున మృతి చెందాడు. కార్యక్రమంలో పరుశరాములుపాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

వెల్దండ, జనవరి 13 : మండలంలోని చెదురుపల్లి గ్రామంలో యువకులు తాలుకాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు అశోక్, వెంకట్, మాస్టర్ అంజి పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు. కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

నేడు మైబుసుభాని ఉర్సుషరీఫ్ ఉత్సవాలు

చారకొండ, జనవరి 13 : మండల కేంద్రంలో బొడబండ వద్ద మైబు సుభాని ఉర్సుషరీఫ్ ఉత్సవాలు నేటి నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న నిర్వాహకులు మహ్మద్ సత్తార్, మట్ట వెంకటయ్య శనివారం పేర్కొన్నారు. ఆదివారం గంధోత్సవం, సోమవారం కందూళ్లు, దీపారాధన, మంగళవారం ఖురాన్, ఫాతేహ, ఖవాలీ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. భక్తులు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

గాలికిపటం ఎగరేస్తూ.. విద్యుత్‌షాక్‌కు గురై బాలుడి మృతి

- హైదరాబాద్ ఆసుపత్రికి తరలింపు

అచ్చంపేట, జనవరి 13 : అచ్చంపేట పట్టణంలో వెంకటేశ్వరకాలనీకి చెందిన జోహైల్ (12) బాలుడు శనివారం సాయంత్రం గాలిపటం ఎగిరేస్తూ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. తమఇంటిపై గాలిపటం ఎగిరేస్తుండగా అనుకోకుండగా విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు. కింద పడగా కుటుంబ సభ్యులు గ్రహించి వెంటనే అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స నిర్వహించారు. బాలుడి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్సకు హైదరాబాద్‌కు తరలించారు.

గుర్తు తెలియని మహిళ మృతి

బల్మూరు, జనవరి 13 : మండలంలోని జినుకుంట సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు సాయంత్రం వ్యవసాయ పనులను ముగించుకొని రైతులు గ్రామానికి వస్తుడంగా మార్గమధ్యలో మామిడి తోట సమీపంలో గుర్తు తెలియని మహిళ పడిఉండడాన్ని గమనించి గ్రామస్తులకు సమాచారమిచ్చారు. వారు వచ్చి పరిశీలించగా మహిళ మృతి చెందినట్లు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

బస్సు ఢీకొని యువకుడు మృతి

బిజినేపల్లి, జనవరి 13: ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని మంగనూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకున్నది. పోలీసులు కథనం మేరకు గ్రామానికి చెందిన నాగేశ్(27) బైక్‌పై గ్రామం నుంచి గౌరారం వైపు వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి కొన్ని నెలల క్రితమే వివాహమైనట్లు తెలిపారు. మృతుడి తండ్రి శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపాల్‌నాయక్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా దవాఖానలో నగేశ్ మృతదేహానికి ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

భృంగివాహనంపై ఊరేగిన ముక్కంటీశుడు

శ్రీశైలం, జనవరి 13 : శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి అమ్మవార్లు భృంగివాహనంపై ఊరేగారు. ఏడు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో రెండో రోజు ఉదయం స్వామిఅమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించినట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. సాయంత్రం ప్రదోశ కాలపూజలు, హోమాలు, జపానుష్టానాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకర మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేక అలంకరణలో చెంచు కళాకారుల జానపదాలు, కోలాటాలు, హరిదాసుల విన్యాసాల మధ్య ఊరేగించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి పెద్దిరాజు, ఈఈ రామకృష్ణ పౌరసంబంధాల అధికారి శ్రీనివాసరావు, ఏఈఓలు మోహన్, హరిదాస్, ఫణీంద్ర ప్రసాద్,మల్లికార్జున రెడ్డి, శ్రీశైల ప్రభ సంపాదకులు అనీల్‌కుమార్, సీఎస్‌వో అయ్యన్న, పర్యావేక్షకులు రవి, మధుసూదన్‌రెడ్డి, స్వాములు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సామూహిక భోగిపండ్లు

సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఐదేండ్ల లోపు చిన్నారులకు సామూహిక భోగి పండ్లు పోసే కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. అక్కమహాదేవి అలంకారమండపంలో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో పేర్లు నమోదు చేసుకున్నవారితో పాటు భక్తుల పిల్లలు కూడా పాల్గొన వచ్చని తెలిపారు. ఆలాగే సాయంత్రం స్వామివారికి రావణవాహన సేవ నిర్వహించనున్నట్లు తెలిపారు.

శ్రీశైల మల్లన్న సన్నిధిలోప్రముఖులు

శ్రీశైలం, జనవరి 13 : శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లను శనివారం నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ జడ్జి జస్టిస్ లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. ఆలయ శ్రీకృష్ణరాయగోపురం వద్ద వీరికి ఏఈవో మోహన్, సూపరింటెండెంట్ రవి కుమార్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

అమ్మవారికి పూజలు చేస్తున్న ఆలయ అర్చకులు

ఇంటింటికీ అయోధ్యరాముడి అక్షింతలు

వెల్దండలో అక్షింతలు పంచి పెడుతున్న నిర్వాహకులు

వెల్దండ/ఊర్కొండ, జనవరి 13 : మండల కేంద్రంలో శనివారం అయోధ్య రామమందిరం అక్షింతల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కేం ద్రంలో ఇంటింటికీ అక్షింతలను పంచి పెట్టా రు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి ఉన్నారు. ఊర్కొండ మండలంలో ఇప్పపహాడ్‌లో అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేశారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, జనవరి 13: మండలంలోని గంగారం గ్రామంలో శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ అందజేశారు. ఇంటింటికీ తిరుగుతూ అక్షింతలను అందజేశారు. కార్యక్రమంలో రాజవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, జనవరి 13 : రాముడి అక్షింతలను అయోధ్యనగర్, శాంతిగూడెం గ్రామాల్లో సీతారామచంద్రస్వామి అర్చకులు లక్ష్మణ్‌శర్మ ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను, ఉపసర్పంచ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గంగారంలో శ్రీరాముడిఅక్షి ంతలుఅం దజేస్తున్న గ్రామస్తులు

కొల్లాపూర్ మండలంలో..

కొల్లాపూర్, జనవరి 13 : మండలంలోని ముక్కిడిగుండంలో శనివారం అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామ భక్తులు శ్రీనివాస్‌యాదవ్, శివుడు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 13: మండలంలోని చెన్నపురావుపల్లిలో సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీసర్పంచ్ వెంకటస్వామి, ఎంపీటీసీ రామ చంద్రయ్య ఆధ్వర్యంలో శ్రీరాముడి అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఆంజనేయ దేవాలయంలో పూజలుచేసి అక్షింతలను ఊరేగిస్తూ ఇంటింటికీ పంపిణీ చేశారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, జనవరి 13 : మండలంలోని తెలుగుపల్లిలో లింగమయ్య ఆధ్వర్యంలో అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. శ్రీరామాంజనేయ బృందం సంకీర్తనల మధ్య అక్షింతలను ఊరేగించి ఇంటింటికీ అందజేశారు.

నేడు వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

కొల్లాపూర్, జనవరి 13: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని బండయ్యగుట్ట , సోమశిలలోని శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి, పట్టణంలోని రామమందిరంలో గోదా రంగనాథస్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయాల నిర్వాహకులు శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఉదయం 10గంటలకు నిర్వహించనున్న కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని సోమశిలలో వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గోవిందరెడ్డి తెలిపారు.

సోమశిలఆ లయంలో కొలువైన శ్రీదేవి, భూదేవి సహితవేం కటేశ్వరస్వామి

కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు

నాగర్‌కర్నూల్, జనవరి 13: మండలంలోని శ్రీపురం గ్రామంలో వెలిసిన రంగ నాయకస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు కొనసాగుతున్నాయి. గత నెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన ఉత్సవాలు ఈనెల 15వ తేదీ వరకు కొనసాగనున్నట్లు అలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

ఆకట్టుకున్నము గ్గుల పోటీలు

కొల్లాపూర్ : మాధవస్వామి ఆలయం ముగ్గులు వేస్తున్న మహిళలు

కొల్లాపూర్, జనవరి 13: పట్టణంలోని మా ధవస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆలయం ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో మహిళలు,యువతులు పోటా పోటీగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గు లు వేసి రంగులతో తీర్చిదిద్దారు. ముగ్గులను న్యాయనిర్ణేతలు పరిశీలించి విజేతలను ఎంపికచేశారు.

ఐద్వా ఆధ్వర్యంలో

నాగర్‌కర్నూల్, జనవరి 13: అఖిలభారత ప్రజాతంత్ర్య మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఈదమ్మగుడి ప్రాంతంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గీత మాట్లాడుతూ ముగ్గులు మహిళల నైపుణ్యా న్ని తెలియజేస్తాయన్నారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.

వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

తిమ్మాజిపేట,జనవరి 13 : మండలంలోని అప్పాజిపల్లి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు కొనసాగే బ్రహ్మోత్సవాల్లో తొలి రోజు గణపతి పూజ, సుదర్శన హోమంతో అంకురార్పన చేశారు. అనంతరం వేద పండితులు కృష్ణమూర్తి, గంగాధర శర్మ ఆధ్వర్యంలో పున్యవాచన, అఖండదీపారధన, ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి పల్లకీసేవ నిర్వహించారు. శుక్రవారం నర్సన్న గుట్టపై ఉదయం 11 గంటలకు స్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ కార్యదర్శి రాంచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతమ్మ పాల్గొన్నారు.


స్వామివారి పల్లకీ సేవ నిర్వహిస్తున్న దృశ్యం

భక్తుల కొంగుబంగారం..రామలింగేశ్వరుడు

- ఎత్తం గట్టుపై కొలువైన స్వామి
- నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం
- సంక్రాంతి రోజున ప్రత్యేక పూజలు
- భారీగా తరలిరానున్న భక్తులు


రామలింగేశ్వరస్వామి కొలువైన ఎత్తం గట్టు

కోడేరు, జనవరి 11 : భక్తులు కోరిన కోర్కెలు తీర్చే మహిమ గల దేవుడిగా ఎత్తం రా మలింగేశ్వరస్వామి విరాజిల్లుతున్నాడు. కో డేరు మండలం ఎత్తం గుట్టపై వెలిసిన స్వా మిని సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు సార్లు గుట్టపైకి ఎక్కి కొలిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. రాత్రి వేళల్లో కొండపై వెలిగించే మకర జ్యోతిని దర్శించటానికి ఈ మూడు రోజులు భక్తులు అశేషంగా తరలివస్తారు. స్వామివారి ఉత్సవాలు ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామాల్లో సంక్రాంతి పండుగను ప్రజలు జరుపుకుంటే ఇతర ప్రాంతాలనుంచి పెద్ద సంఖ్యలో భోగి మరుసటి రోజున స్వామి వారికి తమ మొక్కులను చెల్లించుకునేందుకు కొండమీదికి భక్తులు తరలివస్తారు. భక్తులు చీకటిలో చలిని సైతం లెక్క చేయకుండా జనవరి 14, 15, 16 తేదీల్లో సాహసంగా గుట్టపైకి ఎలాం టి ప్రమాదం లేకుండా ఎక్కుతారు. ఈ క్షేత్రం మహిమ గలది కావడంతో పూర్వ రామభ క్తులైన హనుమదాసు, వెంకటదాసులు స్వామిని దర్శించి కీర్తనలు రచించారు. పూర్వం యతులు(సన్యాసులు) ఈ పర్వతంపై తపస్సు చేసినందునా దీన్ని యతులగట్టుగా పిలిచే వారు. కాలక్రమేణా ఎత్తం గట్టుగా మారిందని చెబుతున్నారు. ఎత్తం గట్టుపై వెలసిన రామ లింగేశ్వరుడిపై రకరకాల కథనాలు ప్రచార్యంలో ఉన్నాయి. రామాయణ కాలంలో శ్రీరాముడు వనవాస సమయంలో ఈపర్వతంపైకి వచ్చి విశ్రాంతి తీసుకున్నాడని, ఆ సమయంలో విష్ణుమూర్తిని ప్రతిష్ఠించారని, అక్కడి దైవం లింగరూపంలో ఉండడంతో ఎత్తం రామస్వామిగా భక్తులు కొలుస్తున్నారని పురావస్తుశాఖ అధికారులు తెలుపుతున్నారు. జిల్లాలోనే ఎత్తం గట్టు అత్యంత ఎత్తైన శిఖరమని చెబుతున్నారు.

జిల్లా కేంద్రానికి 34 కిలోమీటర్లు..

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి సుమారు 34 కిలోమీటర్ల దూరంలో ఎత్తం గట్టు ఉన్నది. ప్రధాన రోడ్డు నుంచి వ్యవసాయ పొలాల గుండా గట్టు వద్దకు చేరుకోవచ్చు. మెయిన్ రోడ్డునుంచి గట్టు వద్దకు రోడ్డు సౌకర్యం కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

నేటినుంచి ఈదమ్మ మాంధాత ఉత్సవాలు


తండ్రాలో ఈదమ్మ, మాంధాత

కల్వకుర్తి, జనవరి 13 : గ్రామ దేవతలను కొలుస్తూ.. మొక్కులుచెల్లిస్తూ.. వారం రోజులపాటు సాగే జాతర మండలంలోని తాండ్ర గ్రామంలో నిర్వహించనున్నారు. వారం రోజుల పాటు జాతర సాగుతుంది. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు అత్యధిక సంఖ్యలో జాతరకు హాజరవుతారు. బండిషిడే.. బండ్ల బోనాలతో కార్యక్రమాలు .కనులపండువగా సాగుతాయి.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

లీజుకు ఇవ్వబడును
★ఎదిర, యేనుగొండ 60 ఫీట్ రోడ్డుపై NALA అనుమతి పొందిన 2 ఎకరాల భూమి కమర్షియల్ లీజుకు ఇవ్వబడును, సంప్రదించండి: Cont: 9182290131
NT-MBNR

PLOT FOR SALE
★శ్రీరామ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 244 గజాల E/P, 33 ఫీట్ల రోడ్డు ఉన్న 1 ప్లాటు మరియు ఆదర్శనగర్ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 200 గజాల W/P, 2 ప్లాట్లు 30 ఫీట్ల రోడ్డుకు కలవు సంప్ర|| 9010200425, 9490054541
NT- MBNR

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT- 320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

OWN BUSINESS OFFER

★18-28 సం||ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం||ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794